ఫిబ్రవరి 1 నుండి 20 వరకు డ్రింకింగ్ వాటర్ పై

# గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్


2




గురువారం 22 జనవరి 2026 పేజీలు : 10

# సంక్షేమ ఫలాలు అందజేయడంలో ఉద్యోగుల పాత్ర అభినందనీయం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మార్చి నెలలోపు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
- టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్
- హక్కుల సాధనలో టీఎన్జీవోల పాత్ర గొప్పది
- ఎస్పీ డి వి శ్రీనివాసరావు
- ఉద్యోగుల సహనాన్ని బలహీనతగా భావించవద్దు
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని
- సమస్యలు పరిష్కరించకపోతే మరో ఉద్యమం తప్పదు
- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్





2

**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 21:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందజేయడంలో ఉద్యోగుల పాత్ర అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం టీఎన్జీవోల ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ క్యాలెండర్లను రాష్ట్ర అధ్యక్షులు జగదీశ్వర్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

# ఎప్పుడొచ్చారు అన్నది కాదు గెలుపే మాకు ముఖ్యం



- పాత ముఖాలతో పరాజయం కన్నా గెలుపు గుర్రాలే కె ప్రాధ్యాన్యత
- పార్టీని వ్యతిరేకించే వారితో సంబంధాలు వద్దు
- గీత దాటితే బహిష్కరణ జరుగుతుంది
- రామాయంపేట మున్సిపాలిటీ కైవసమే మన పంతం
- మాజీ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

2

# ప్రభుత్వ నిబంధనలతో మాకు పనిలేదు

-బాటిల్లలో యదేచ్ఛగా పెట్రోల్ విక్రయాలు
-ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జియో పెట్రోల్ బంకు యాజమాన్యం
-ప్రమాదాలు సంభవిస్తే బాధ్యులు ఎవరు?

**అందోలు, జనవరి21, (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ నిబంధనలతో మాకు పని లేదు. మాకు నచ్చిందే చేస్తాం. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతాం. ప్రమాదం అని తెలిసినా నిబంధనలు ఉల్లంఘిస్తాం. లాభాలు రాబట్టడం కోసం చట్టాన్ని చుట్టం చేసుకుంటాం. అందుకోసం ఎవరి ప్రాణాలైనా పణంగా పెడతాం అన్నట్లుగా సాగుతోంది ఆ పెట్రోల్ బంక్ యాజమాన్యం తీరు. అందోలు మండలం రాంసాన్ పల్లి వద్ద 161.వజాతీయ రహదారి పై ఉన్న జియో పెట్రోల్ బంకు యాజమాన్యం నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టారీతిన వ్యవహరిస్తుంది. బాటిళ్లలో పెట్రోల్ విక్రయం చేయవద్దనే ప్రభుత్వ నిబంధనలు ఉన్నా అవేవీ తమకు పట్టవన్నట్లుగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. లాభాపేక్ష తో ప్రజల ప్రాణాలు ఫణంగా పెట్టి బాటిళ్లలో పెట్రోల్ విక్రయాలు



2

చేస్తోంది. పదుల సంఖ్యలో బాటిల్లలో పెట్రోల్ నింపుతూ పైసలు దండుకుంటుంది. బంకు సమీప ప్రాంతాలకు చెందిన వారు యదేచ్ఛగా బాటిళ్లలో పెట్రోల్ తీసుకు వెళుతున్నారు.

## ఫిబ్రవరి 1 నుండి 20 వరకు డ్రింకింగ్ వాటర్ పై గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్

మొదటి పేజీ తరువాయి

ఎండాకాలం గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందుకోసం ఫిబ్రవరి 1 నుండి 20 వరకు డ్రింకింగ్ వాటర్ పై గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరిలో జరిగే స్పెషల్ డ్రైవ్ పై అవగాహన కల్పించేందుకు నూతనంగా ఎన్నికైన సర్పంచులతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో గ్రామాల లో మంచినీటి నిర్వహణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టవలసిన పనుల గురించి అధికారులు వివరించి చెప్పారు. అనంతరం ఆయా గ్రామాల్లో మంచినీటి సరఫరా లో ఉన్న లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రాథమిక అవసరమైన మంచినీటి సరఫరాలో ఎలాంటి అలసత్వం వహించకూడదని, గ్రామాల్లో తలెత్తే సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు మంచినీటిని అందించాలని సూచించారు. సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో, ఎంపీవో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలతో మాకు పనిలేదు

మొదటి పేజీ తరువాయి

నీటి బాటిల్ల విక్రయం జరిగినంత సునాయాసనంగా జియో బంకు యాజమాన్యం బాటిళ్లలో పెట్రోల్ నింపుతూ విక్రయాలు జరుగుతున్నది. పెట్రోలుకు మండే స్వభావం అధికంగా ఉంటుంది. ఆ కారణం చేతనే బాటిళ్లలో పెట్రోల్ నింపడం ద్వారా అనుకోని ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ. మందం తక్కువగా ఉండే బాటిళ్లకు సన్నని రంధ్రాలు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బాటిల్ల నుండి లీక్ అవుతున్న పెట్రోల్ బయటి గాలి, వేడితో చర్యలు జరిపి మంటలు చెలరేగే ప్రమాదం ఉంది. ప్రజలను అనుకోని ప్రమాదాలకు దూరంగా ఉంచడం కోసమే బాటిళ్లలో పెట్రోల్ విక్రయాన్ని ప్రభుత్వం చట్ట విరుద్ధంగా పరిగణిస్తోంది. ఈ నిబంధనను అతిక్రమించిన బంకు యాజమాన్యాలపై కఠినమైన చర్యలు కూడా ప్రభుత్వం తీసుకుంటుంది. కానీ నష్టం ఎవరికి వాటిల్లితే మాకేంటి? కేవలం మాకు ధనార్జనే ముఖ్యం అన్నట్లుగా ప్రజల ప్రాణాలు పణంగా పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా బాటిళ్లలో పెట్రోల్ విక్రయాలు జరుపుతున్న జియో పెట్రోల్ బంక్ యాజమాన్యంపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సామాజ భద్రత తమ బాధ్యతగా భావించే పలువురు కోరుతున్నారు.

# సంక్షేమ ఫలాలు అందజేయడంలో ఉద్యోగుల పాత్ర అభినందనీయం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్‌లతో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలోని ఉద్యోగులు అధికారుల సమన్వయంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని అక్కడక్కడ కొందరు ఉద్యోగుల నిర్లక్ష్యమే అందరికీ చెడ్డ పేరు తెచ్చేలా చేస్తుందని నిర్లక్ష్యాన్ని విడనాడి క్రమం తప్పకుండా విధులకు హాజరై ప్రభుత్వం ఉద్యోగిగా మనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చాలన్నారు, ఉద్యోగుల సమస్యలు నా దృష్టికి తెచ్చిన వెనువెంటనే వీలైనంతవరకు పరిష్కరిస్తున్నానని ఇటీవలే పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు కూడా అర్హతను బట్టి నియామకం చేశామని ఏవైనా పెండింగ్ లో ఉన్న సమస్యలు వీలైనంతత్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. అంతకుముందు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న బకాయిలు రావలసిన కరువు భత్యం మరియు పిఆర్సి ఫిట్మెంట్ ఈ సంవత్సరం మార్చి నెలలోపు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తాము దాచుకున్న డబ్బులు జిపిఎఫ్ ఇతరత్రా ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న బకాయిలు సమయానికి రాక ఉద్యోగుల మనోభావాలు దెబ్బతింటు న్నాయని వారు ఆర్థిక సమస్యలతో సతమత మవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రశ్నించక తప్పదని అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల సాధన పట్ల టీఎన్జీవోల పాత్ర గొప్పదని ఉద్యోగులకు రావలసిన న్యాయమైన కోరికలు సాధించడంలో వారి ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయని తెలియ జేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ ఉద్యోగుల సహనాన్ని బలహీనతగా భావించొద్దని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి గమనిస్తూనే సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చి ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు తెస్తున్నది టీఎన్జీవోలని అన్నారు. టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు ప్రభుత్వ వద్ద పెండింగ్‌లో ఉన్న బకాయిల కారణంగా ఆర్థికపరంగా కుటుంబాలు అనారోగ్యంతో విచ్చినమవుతున్నాయని తదుపరి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని ఇప్పటికైనా ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడనాడి వారి న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య,రాష్ట్ర సహాధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి సత్య నారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శి మినీకే రాజ్ కుమార్, నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుమన్, శేఖర్, శ్రీనివాస్, అగ్రికల్చరల్ ఉద్యోగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి, టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫజాలుద్దీన్, అర్షద్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శి శివాజీ, కిరణ్ కుమార్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, ఆఫీస్ సెక్రెటరీ సలీం, కార్యవర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, మెదక్, రామయంపేట్, అల్లాదుర్గ్, నర్సాపూర్, ఏడుపాయల వనదుర్గ, చేగుంట యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు ఆరేళ్ల రామా గౌడ్, అనుముల ప్రభాకర్, ధర్మాచందర్, రాకేష్, ప్రశాంత్, విజయ్, సందీప్, నిఖిల్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాయితి సంతోష్, చంద్రహాస్, శ్రీకాంత్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, క్లాస్ ఫోర్త్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జలగం ప్రసాద్, రిజ్వాన్ అలీ, వివిధ డిపార్ట్మెంట్ ఫోరంల అధ్యక్ష కార్యదర్శులు శ్రీ హర్ష, శేఖర్, సంగమేశ్వర్, మంజుల, లింగ మూర్తి, సాయి, లింగప్ప, లైబ్రరీ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు శంకర్ యాదగిరి లతోపాటు జిల్లాలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎప్పుడొచ్చారు అన్నది కాదు గెలుపే మాకు ముఖ్యం

మొదటి పేజీ తరువాయి

పార్టీలో 40 సంవత్సరాలు నుండి పనిచేస్తున్నట్టు కాదు ఎన్నికల్లో గెలవడమే ముఖ్యమని గెలుపే లేకుంటే పార్టీ ప్రతిష్ట గంగలో కలిసిపోతుందని పాత ముఖాల కన్నా కొత్త గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్టు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.ఆయన రామాయంపేట పట్టణంలోని శారద లాడ్జిలోని సమావేశ మందిరంలో మండలానికి చెందిన సుతార్ పల్లి శివయ్య పల్లి గ్రామ పంచాయతీల సర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గెల్పే లేకుంటే ఏ పార్టీ కూడా ముందుకు పోదని ఎంత పాత వారైనా గొప్పవారైనా గెలవకపోతే పార్టీ ప్రతిష్ట గంగలో కలిసిపోతుందని అందుకే ఆలోచించి సర్వేలు నిర్వహించి గెలిచే వారికి రామాయంపేట కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తుందన్నారు. ఇందుకోసం కొందరు పాత స్నేహితులు గాని బంధువులు గాని కాంగ్రెస్ వ్యతిరేక పార్టీల వారితో ఎట్టి విషయంలో మాట్లాడవద్దని ఆయన హుకుం జారీ చేశారు అలా చేస్తే పార్టీ రహస్యాలు వ్యతిరేక పార్టీ వారికి చేరిపోతాయన్నారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎన్నికల అయ్యే వరకు అలా మాట్లాడిన బహిష్కరిం చడం జరుగుతుంద అన్నారు. ఎవరితోనైనా కలిసి ఉండవచ్చు అన్నారు. మున్సిపాలిటీల గెలుపులు జిల్లా స్థాయి నుండి కాక రాష్ట్రస్థాయి వరకు కూడా పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం త్యాగాలు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా రామాయంపేట మున్సిపాలిటీ 12వార్డుల్లో విజయం సాధించాలని ఆయన పిలుపు నిచ్చారు అనంతరం సుచార్ పల్లి సర్పంచ్ సునీల్ ను శివాయపల్లి సర్పంచ్ రవీందర్ ను శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వార్డు సభ్యులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు వారందరినీ హనుమంతరావు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సర్పంచులు మండలంలోని వార్డు సభ్యులు కార్యకర్తలు రామాయంపేట పట్టణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి ఆంజనేయులు అధ్యక్షుడు చింతల స్వామి మండల అధ్యక్షుడు మండల కాంగ్రెస్ మహేందర్ రెడ్డి రామాయంపేట మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు రామాయంపేట ఎన్నికల ఇంచార్జ్ బాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి సీనియర్ మాజీ జెడ్పిటిసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ షరాఫ్ యాదగిరి చిలుక స్వామి దేవుని రంజిత్ విరాట్ చింతల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# వెల్దుర్తిలో స్త్రీ శక్తి కార్యాలయం నిర్వీర్యం - అధికారుల గైర్హాజరు

**- సీసీలు, వివోఏ విధుల పట్ల పూర్తిగా అలసత్వం**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 21**



వెల్దుర్తి మండల కేంద్రంలోని స్త్రీ శక్తి మండల మహిళ సమైక్య కార్యాలయం ప్రస్తుతం అధికారులూ, సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువెత్తు ఉదాహరణగా మారిందన్న తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయానికి బాధ్యత వహించాల్సిన అధికారి రోజువారీగా హాజరవుతారా లేదా అన్న స్పష్టత లేకపోవడంతో మొత్తం వ్యవస్థే గాడి తప్పిందని మహిళలు మండిపడుతున్నారు.అధికారుల తరచు గైర్హాజరు కారణంగా కార్యాలయంలో క్రమశిక్షణ పూర్తిగా కూలిపోయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దాని ప్రభావంగా సిబ్బంది కూడా విధుల పట్ల పూర్తిగా అలసత్వంగా మారారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ విధులకు హాజరవ్వాల్సిన సిబ్బంది రెండు, మూడు రోజులకు ఒకసారి మాత్రమే కార్యాలయానికి వస్తున్నారని, కొందరు అసలు కనిపించడమే లేదని మహిళలు ఆరోపిస్తున్నారు. అధికారి లేకపోవడంతో సీసీలు, వివోఏలు వంటి కీలక బాధ్యతలున్న సిబ్బంది కూడా సమయపాలన పాటించకపోవడం, విధులకు ఆలస్యంగా రావడం లేదా రాకపోవడం పరిపాటిగా మారిందని పేర్కొంటున్నారు. వారిని ప్రశ్నించే అధికారి లేకపోవడంతో కార్యాలయంలో అడ్డూ అదుపు లేకుండా పోయిందని విమర్శిస్తున్నారు. ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన మహిళ సమైక్య కార్యాలయం ప్రస్తుతం బాధ్యతారాహిత్యానికి కేంద్రంగా మారిందని మహిళా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చినా స్పందన లేకుండా తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని ఏపిఎం తో పాటు విధుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# యువత క్రీడలల్లో రానించాలి సర్పంచ్ నాయిని వెంకగౌడ్

– మ్యాచ్ ప్రైజ్ మనీ 30 వేలు అందించిన సర్పంచ్ నాయిని వెంకగౌడ్ ( గజినీ)

**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 21 :**

యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలల్లో రాణించాలని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) అన్నారు. బుధవారం అప్పాజీపల్లి యువకులు తొలిసారి ప్రారంభించిన ప్రేమియర్ లీగ్ సీజన్ 1 లో విజేతలైన సన్ రైజ్ టీమ్ కు మ్యాచ్ ప్రైజ్ మనీ 30,000 సర్పంచ్ నాయిని వెంకగౌడ్ (గజినీ) అందజేశారు. ఉప సర్పంచ్ చెలం నర్సింలు 6 వేలు, కొంగోటి వీరేషం 6 వేలు, వార్డ్ సభ్యులు సదాల నర్సింలు మన అఫ్ ది మ్యాచ్ ప్రైజెస్, వార్డ్



మెంబెర్ మానేపల్లి సావిత్రి 5 వేలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు తమ ప్రతిభను చాటి మండల జిల్లా స్థాయిలో క్రీడలల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలన్నారు. యువకులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని సర్పంచ్



స్పష్టం చేశారు. ప్రభుత్వం క్రీడలకు సంబందించిన స్థలాన్ని గుర్తించిన చదును చేయడతో పాటు అవసరమైన క్రీడా సామాగ్రిని సమాకుర్చుతానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని అనునిత్యం దగ్గరుండి విజయవంతం చేసిన చింతల సురేందర్, ఏగొండ, సదాలరవి, దాది కృష్ణ. సదాల శీను లను అభినందించారు.

# మునిసిపల్ ఎన్నికల సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్

– మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్

– సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్, జనవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )**

పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ మున్సిపాలిటీ మరియు నూతనంగా ఏర్పాటు చేసిన కోహీర్ మునిసిపాల్టీల ఎన్నికల సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు డా॥చంద్ర శేఖర్ ప్రసంగిస్తూ రానున్న మునిసిపల్ ఎన్నికల్లో అందరూ నాయకులు కార్యకర్తలు సమీక్షిగా పని చేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయలని కొరకు, అలాగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పార్టీ పరంగా సమన్వయం పాటించి అధి ష్టానం మొగ్గు చూపినా వారికే ఈ ఎన్నికల్లో పని చేసి ప్రతిఒక్కరికీ మన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమా పథకాలను వివరించి జరుగుతున్న అభివృద్ధి ని చూపిస్తూ అభ్యర్థుల గెలుపు దిశగా కృషి చేసి జహీరాబాద్ లో, కోహీర్ లో కాంగ్రెస్ జెండా ఎగరేవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ తన్వీర్, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి, పట్టణ అధ్యక్షులు కండేం. నర్సింలు, మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్, మాక్సూద్ అహ్మద్, నరసింహ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబ్బాసుం, కాంగ్రెస్ నాయకులు మంకల్ శుభాష్, హుగ్గేల్లి రాములు, కోహీర్ పట్టణ అధ్యక్షులు శంషీర్, మాజీ ఎంపీపీ షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కుల కోసం పోరాడే మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును సిట్ విచారణ పేరుతో ఇబ్బంది పెడితే సహించం





– ప్రజల మద్దతుతో పోరాడుతాం జి యం ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుబ్బపు మచ్చేందర్

**నారాయణఖేడ్ జనవరి 22 (ప్రజా జ్యోతి)**

ప్రజల హక్కుల కోసం పోరాడే మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ను సిట్ విచారణ పేరుతో ఇబ్బంది పెడితే సహించం అని ప్రజల మద్దతుతో పోరాడుతాం అని జి యం ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుబ్బపు మచ్చేందర్ తెలిపారు. గురువారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుబ్బపు మచ్చేందర్ మాట్లాడుతూ విచారణ పేరుతో జననేత హరీష్ రావు కు ఇబ్బంది పెడితే ప్రజలతో మమేకమై ప్రభుత్వం తో పోరాటానికి సిద్దమైతమన్నారు. ఆయన నిప్పు లాంటి వారని ఆయన పారదర్శక పాలన అందించారని ప్రజలకు ఎ ఇబ్బంది కలిగించే ఎ సమస్యనైనా ముందుండి తిరుస్తారని అటువంటి ప్రజా నాయకుడి పై ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇలా విచారణ పేరుతో ప్రతిపక్ష నాయకులను వేధించటం సబబు కాదన్నారు.మీరు ఎన్ని జిత్తుల నాటకాలు వేసిన క్లీన్ చిట్ గా వచ్చే నాయకుడు మా హరీష్ అన్న అన్నారు. మీరు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా..నీ అవినీతి,దోపిడీపై బీఆర్ఎస్ గొంతులు సింహంలా గర్జిస్తూనే ఉంటారన్నారు.రాష్ట్ర ప్రజల పక్షాన అడుగుతు... ప్రశ్నిస్తూనే ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, కంగ్టి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ అమర్య నాయక్, ముత్యాల సాయిలు,మాజీ సర్పంచ్లు దామరగిద్ద శంకర్, నాగూర్ కె మాజీ సర్పంచ్ ఈరప్ప, బి ఆర్ ఎస్ నాయకులు ఉసిరికేపల్లి వెంకట రావు,మహిపాల్ రెడ్డి,బోరంచ సంగారెడ్డి, శ్రీకాంత్, ఇస్మాయిల్, నరేష్, తుకారాం, పవన్, సందీప్, కార్తీక్, రాజు, హన్మండ్లు, శివాజీ,తదితర నాయకులు,యువత పాల్గొన్నారు.

# శాస్త్రీయంగా జంతుగణన

– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 21 :**

నాలుగు ఏళ్లకు ఒకసారి జరిగే ఆల్ ఇండియా టైగర్ ఎస్టి మేషన్ (ఏఐటీఈ )మెదక్ జిల్లా వ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా మెదక్ అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అటవీశాఖ అధికారి జోజీతో కలిసి ఉదయం పోచారం అభయారణ్యం కింద ఉన్న బూరుగుపల్లి అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న జంతు గణన ను పరిశీలించారు.మూడు రోజులపాటు మాంసాహార జంతువుల గణన తదనంతరం మరో మూడు రోజులపాటు శాకాహార జంతువుల గణన ఉంటుందని అదనపు కలెక్టర్ మేంచు నగేష్ తెలిపారు. జిల్లా అటవీశాఖ అధికారి జో జీ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఆరు రేంజ్ లు, 98 బిట్ ల లో మాంసాహార జంతు గణన కొనసాగుతుందన్నారు.. చిరుత పులులు ఎలుగుబంటి, నిల్ గాయి, కొండ గొర్రె తదితర జంతువుల పాదముద్రలను విసర్జితలు, జంతువుల వెంట్రుకలు, గోళ్ళు, తదితరాలను ఏం స్ట్రిప్ట్ యాప్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, డి టి చరణ్, ఎఫ్ ఆర్ ఓ మనోజ్ కుమార్, డి ఆర్ ఓ వేణు,ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోటారు వాహనాల చట్టం పై అవగాహన సదస్సు

– సీనియర్ సివిల్ జడ్జి జి.కవిత దేవి

**జహీరాబాద్, జనవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )**

స్థానిక పస్తాపూర్ ఎన్ కన్వెన్షన్ హాల్ లో మోటారు వాహనాల చట్టం పై నిర్వ హించిన అవగాహన సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి ముఖ్యఅతిధిగా హాజరై వాహనదారులకు మోటారు వాహనాల చట్టంపై అవగాహన కల్పించారు. వాహనాల రిజిస్ట్రేషన్,లైసెన్స్ పొందే విధానం, డ్రైవింగ్ నియంత్రణ, డ్రైవింగ్‌లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదాల నియంత్రణ తదితర అంశాల పై వివరించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు శిక్షర్హులని సూచించారు. వాహనదారులు లైసెన్స్ హెల్మెట్ లేకుండా వాహనాలను నడపవద్దని అలాగే ఫోన్లో మాట్లాడుతూ గాని, మద్యం సేవించి గాని వాహనాలు నడపవద్దని



సూచించారు. పైన పేర్కొన్నవిధంగా వాహనాలు గనక నడిపితే కఠిన శిక్షలకు గురియవడమే కాకుండ జరిమానాలకు కారకులవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులతో పాటు స్థానిక ఆర్టివో, ఆర్డివో పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి21**

మండల కేంద్రమైన కౌడిపల్లిలో బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి పతాకావిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు రిటైర్డ్ ఎస్సై, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శేట్టయ్య రిటైర్డ్ ఫార్మసిస్ట్ పురుషోత్తం, జిల్లా పద్మశాలి సంఘం యువత ఉపాధ్యక్షుడు తిరుమలేష్, సంఘం నాయకులు పోల నవీన్, దుర్గయ్య భీమేష్ శ్రీనివాస్ వెంకటేశం శ్యాం కుమార్ రవి శ్రీనివాస్, కృష్ణ ఆంజనేయులు వీరేష్ నరేందర్ పురుషోత్తం తదితరు పాల్గొన్నారు.

## డాక్టరేట్ ఓం ప్రకాష్ ఘన సన్మానం



**నారాయణఖేడ్ జనవరి 21 (ప్రజా జ్యోతి)**

ప్రముఖ సామాజిక సేవకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలింగ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి ఓం ప్రకాష్ ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానం చేసిన నారాయణఖేడ్ ప్రభుత్వ మోడల్ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్.డి.ఓం ప్రకాశ్ చేస్తున్న సేవలు కొనియాడుతూ నేటి యువతి, యువకులు సామాజిక సేవలలో ముందుండాలని కోరారు. ఓం ప్రకాష్కు డాక్టరేట్ పొందిన సందర్భంగా శాలువాతో సన్మానం చేసిన నారాయణఖేడ్ ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. నారాయణ ను హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములు, షాబాద్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడుపాయల హుండీ ఆదాయం 52 లక్షల 42 వేలు

**- సహాయ కమిషనర్ సులోచన కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్**

**పాపన్నపేట మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 21:**



తెలంగాణ లోనే ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని దేవస్థానం నందు బుధవారం ఆలయ కార్యనిర్వ హణాధికారి చంద్రశేఖర్ మరియు దేవాదాయ శాఖ శ్రీమతి సులోచనస్పెషల్ ఆఫీసర్ సహాయ కమిషనర్, మెదక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, పాపన్నపేట్ పోలీస్ సిబ్బంది మరియు శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 61రోజులకు గాను హుండీ ఆదాయం 52లక్షల 42వేల905 రూపాయలు వచ్చిందని తెలిపారు.

# హెల్మెట్ సీటుబెల్ట్‌తోనే ప్రాణాల రక్షణ

**- వెల్దుర్తిలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం: ఎస్సై రాజు**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 21**

వెల్దుర్తి పట్టణంలో బుధవారం స్థానిక ఎల్లమ్మ గుడి సమీపంలో ఎస్సై రాజు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్సై మాట్లాడుతూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.




మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కుటుంబాలు రోడ్డు ప్రమాదాల్లో తమ ఆప్తులను కోల్పోతున్నారని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా పై అవగాహన కలిగి ఉండాలని హెచ్చరించారు.అలాగే, వేగ పరిమితులను అతిక్రమి ంచడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదంగా




మారే అవకాశం ఉందని, అందుకే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని అన్నారు. రోడ్డు భద్రత పాటిస్తేనే కుటుంబాలకు భద్రత, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత, నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు రక్షణ కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు తో పాటు పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీలో రూ 31.70 కోట్లతో అభివృద్ధి పనులు

**- 13 వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి , జనవరి 21 ప్రజా జ్యోతిన్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి మున్సిపాలిటీ లో 31.70 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధి లోని 13 వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఆమె కొబ్బరి కాయ కొట్టి లాంఛనంగా శంకుస్థాపన చేశారు. రూ.31.70 కోట్ల HMDA, UIDF




నిధులతో సంగారెడ్డి మున్సిపాలిటీలో పలు వార్డుల్లో సిసి రోడ్లు , డ్రైన్‌లతో పాటు3 కోట్ల రూపాయలతో రాజీవ్ పార్క్ సుందరీకరణ, 2 కోట్లతో రాజంపేట నుండి ఈద్గా వరకు ఫిల్టర్ బెడ్ రోడ్ నిర్మాణానికి ఈ రోజు శంఖుస్థాపనలు



చేశారు. ఈ కార్యక్రమం లో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోంగుల రవి, అశోక్ రెడ్డి, కూన సంతోష్, షఫీ హఫీజ్, కిరణ్ గౌడ్, మహేష్, శ్రీకాంత్ గౌడ్, ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలి

**- బాధితులకు పరిహారం అందించాలి**

**- కుల నిర్మూలన జరగాలి**

**- జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలి**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 21:**

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలని, బాధితులకు సత్వరమే పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.బుధవారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సమావేశం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు ,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ తోపాటు జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. కుల నిర్మూలన జరగాలని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్కోర్టును ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతికి




చర్యలు చేపడుతున్నట్లు, బాధితులకు పోలీస్ శాఖ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ లలో అసైన్డ్ భూముల సమస్యలు పరిష్క రించాలని, జనవరి 26వ తేదీన అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని, బాధితులకు పరిహారం ఇవ్వడంలో ఆలస్యమైతుందని, ఎవరైనా బాధితుల పిల్లలు ఉంటే వారికి విద్య, వైద్యం అందించాలని, జిల్లాలో పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగారావు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి,తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మెదక్ ఆర్డిఓ రమాదేవి, జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులను గెలిపించే బాధ్యత క్యాడర్ పై ఉంది

- సర్వే ఆధారంగానే టికెట్లు డిసైడ్
- మ్యాచ్ ఫిక్సింగ్ లకు పాల్పడితే శాశ్వతంగా సస్పెండ్ చేస్తాం
- టికెట్లురాని వారు ఆందోళన చెందవద్దు
- నామినేటెడ్ పోస్టుల్లో వారికి న్యాయం చేస్తాం
- జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ ల్లో కాంగ్రెస్ జెండా ఎగురావేస్తాం
- మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావ్

**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 21:**

మున్సిపల్ ఎన్నికల్లో సర్వే ఆధారంగానే అభ్యర్థులకు టికెట్లు డిసైడ్ చేస్తామని, ఇప్పటికే ఒకసారి సర్వే పూర్తి అయిందని, ఇంకా సర్వేలు నిర్వహిస్తున్నామని మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనం పల్లి హన్మంత రావ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నుంచి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మైనం పల్లి హన్మంత రావ్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.మ్యాచ్ ఫిక్సింగ్ లకు పాల్పడితే పార్టీ నుంచి శాశ్వతంగా తొలగిస్తామని హెచ్చరించారు. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులుంటే ఈ రోజు పార్టీలో చేరిన టికెట్లు ఇస్తామన్నారు. టికెట్లు రాని సీనియర్లు ఆందోళన చెందవద్దని, వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామన్నారు.మంచి మెజార్టీతో గెలిస్తే సీఎంతో మాట్లాడి మరిన్ని నామినేటెడ్ పోస్టులు తీసుకవస్తానన్నారు. అభ్యర్థులను గెలిపించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికలు అయ్యే లోపు ఇతర పార్టీల నేతలతో మాట్లాడవద్దని సూచించారు. కాంగ్రెస్ దెబ్బకు హరీష్ రావ్ మెదక్ వైపు తొంగి చూడవద్దని, ఆ దిశగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెండేళ్లలో మెదక్ నియోజక వర్గ అభివృద్ధి కి వందలాది కోట్ల రూపాయల నిధులు తెచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ఇటీవల మెదక్ మున్సిపాలిటీకి రూ 85 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకొచ్చారన్నారు. ఏడుపాయల కు రూ 35 కోట్లు, మెదక్ చర్చి కి రూ 30 కోట్లు తెచ్చామని పనులు సైతం జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ తోడుపు నూరి చంద్రపాల్, గూడూరి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్,సీనియర్ నాయకులు మ్యాడం బాలకృష్ణ, రాగి అశోక్,బొజ్జ పవన్, అరుణార్తి వెంకట రమణ,ఉప్పల రాజేష్, ముత్యాంగౌడ్, మున్నా, అఫ్జల్, దుర్గ ప్రసాద్, శంకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, దయా సాగర్, మధు, దేవులా తదితరులు పాల్గొన్నారు.




# విద్యతోనే సమాజంలో గౌరవం ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి

**అల్లాదుర్గం జనవరి 21 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. విద్య తోనే సమాజంలో గౌరవమని ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం డిజిటల్ ఫ్యానెల్స్ టీవీ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ తరగతులను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు ఉపయోగముంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యం కోసం నిరంతరం మనస్ఫూర్తిగా పనిచేయాలని సూచించారు. రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చేలా విద్యార్థులు బాగా చదవాలనికోరారు. అనంతరం ఇన్చార్జి ప్రిన్సిపాల్ తుకారం మాట్లాడుతూ ప్రభుత్వం జూనియర్ కళాశాలకు 6.45 లక్షలు విలువగల డిజిటల్ ప్యానల్స్ ను ఇంటర్మీడియట్ బోర్డ్ ద్వారా కళాశాలకు అందించడం జరిగిందని, దీని ద్వారా పోటీ పరీక్షలకు సంబంధించిన సమాచారని ఉచితంగా నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఫిజిక్స్ వాల, కానకాడమీ ల ద్వారా ఆన్లైన్ తరగతుల ను నీట్, జేఈఈ మెయిన్స్,తదితర పోటీ పరీక్షల కొరకు విద్యార్థులు సంసిద్ధం చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ కౌన్సిలర్ నరసింహారెడ్డి, అధ్యాపకులు శ్యామ్ రావు, రవికుమార్. శివకుమార్, దత్తు, శంకర్ ,స్రవంతి ,ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.




# తూప్రాన్ నూతన ఎస్సైగా గంగరాజు బాధ్యతల స్వీకారం

- శాంతి భద్రతలే ప్రథమ లక్ష్యం

**తూప్రాన్ ప్రజాజ్యోతి జనవరి 21**

తూప్రాన్ పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్సై)గా గంగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మరియు సీఐ రంగాకృష్ణ నూతన ఎస్సైను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్సై గంగరాజు మాట్లాడుతూ, తూప్రాన్ పోలీస్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడటమే తన ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ తొలి ప్రాధాన్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ఆస్తి నేరాల నియంత్రణ, మహిళలు మరియు బలహీన వర్గాల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. అలాగే రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు. పోలీస్‌ప్రజల సమన్వయంతోనే శాంతియుత తూప్రాన్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై గంగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు.

- ఎస్ఐ శంకర్




**అల్లాదుర్గం జనవరి 21 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని ఎస్ఐశంకర్ తెలిపారు. అల్లాదుర్గం రహదారి పై బుధవారం వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, అదే మనకు శ్రీరామరక్షని పేర్కొన్నారు. రాంగ్ రూట్లో ప్రయాణించే రాదని, పాత వాహనాలు కొనేటప్పుడు తప్పకుండా తమ పేరు పైకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య, సిబ్బంది జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించిన పద్మశాలి సంఘం కల్హేర్



**కల్హేర్. 21 జనవరి ప్రజా జ్యోతి....**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలము లోని శ్రీరామచంద్రమూర్తి ఆలయంలో కల్హేర్ మండలానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో జనపద్దారకుడు ఆదర్శప్రాయుడు మార్కండేయ జయంతిని నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి. గడీల సత్య నారాయణ. డాక్టర్ శంకర్ గడీల సాయిలు అలిగే నాగ భూషణం. అలిగి సత్యనారాయణ. నక్క రాములు. వీరేశం. తదితరులు మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో చల్లగా చూడాలని భగవంతుని కృప కటాక్షాల తో దీవించాలని కోరుకున్నారు అలాగే.క్రిష్ణాపూర్ గ్రామంలో బుధవారం పద్మశాలి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. మార్కండేయ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ జీవితంలో ప్రతి ఒక్కరు భక్తి పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్హేర్ మండల శాఖ అధ్యక్షుడు బైరు భాస్కర్, సంఘ సభ్యులు, సంగయ్య, రవీందర్, దాదే సాయిలు, నర్సింలు, పందరి, ప్రవీణ్ పాల్గొన్నారు

## వధువు కు పుస్తె మట్టెలు పంపిణి



**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 21 :**
పేదింటి ఆడపడుచు వివాహానికి పూస్తె,మట్టెలు అందచేశారు. బుధవారం కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి నర్సమ్మ, విట్టల్ దంపతుల కుమార్తె శైలజ వివాహానికి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి సహకా రంతో, గ్రామ సర్పంచ్ లతాశ్రీ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందచేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పోతం శెట్టిపల్లి గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు నాని, నీరుడి ఆగమయ్య, మధు గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి బాలికల కబడ్డీ లో రాయలపూర్ విజయం



**ప్రజా జ్యోతి రామాయంపేట**
రామాయంపేట మండలం రాయలపూర్ గ్రామం ప్రభుత్వ పాఠశాల బాలికల విద్యార్థులు బుధవారం రామాయంపేట బాలుర ప్రభుత్వపాఠశాల మైదానం మైదానంలో జరిగిన సీఎం కప్ కబడ్డీ బాలికల పోటీలలో రాయిలాపూర్ ప్రభుత్వ పాఠశాల బాలికలు మండల స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గట్టు సుశీల ప్రోత్సాహంతో విద్యార్థినిలు విజయం సాధించారని వారికి అన్ని విధాల ఖర్చులతో పోద్బలం ఇచ్చారని తెలిపారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి వరకు ఎదగాలని సర్పంచ్ కోరుకున్నట్టు వారు తెలియజేసారు. ఇక ముందు కూడా క్రీడలకు గ్రామం నుంచి అన్ని విధాల సహకరిస్తారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గట్టు ప్రశాంత్ మంజుల సునీత రాజేందర్ శ్రీనివాస్ స్వామి స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ ఫుట్బాల్ అకాడమీ కోఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# అందోలు 20వ వార్డు నుండి బరిలో సురోత్తం రెడ్డి

– స్థానిక ప్రజలనుండి పెరుగుతున్న మద్దతు

– మంత్రి ఆశీస్సులతో కౌన్సిలర్ గా పోటీకి రంగం సిద్ధం

**అందోలు, జనవరి21, (ప్రజాజ్యోతి):**
మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో జోగిపేటలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. రోజురోజుకు పరిణామాలు మారుతూ వస్తున్నాయి. ఎలాగైనా పోటీలో ఉండాలని కొందరు ముందుగానే ఆయా వార్డుల్లో సొంత నిధులతో పనులు చేశారు. తీరా రిజర్వేషన్లు నిరాశ పరచడంతో పక్కవార్డుల్లో పోటీ చేయటానికి పావులు కదుపుతున్నారు. అయితే చిక్కంతా ఇక్కడే వచ్చి పడింది. ఆయా వార్డుల్లో స్థానికంగా ఉన్న నాయకులకు, పక్కవార్డు నుంచి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడానికి మాత్రమే వలస వస్తున్న సొంత పార్టీ నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉందనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల కేటాయింపులో 20వ వార్డు అన్ రిజర్వ్ జనరల్గా నిర్ణయించబడడంతో హేమాహేమీలు ఈ వార్డు నుంచి పోటీలో ఉండేందుకు తమ తమ స్థాయిల్లో పావులు కదుపుతున్నారు. పక్క వార్డు నుంచి ఎన్నికల కోసం వలస వచ్చే నాయకులకు, స్థానికంగా ఉండే నాయకులకు మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. దీంతో 20వ వార్డులో ఏ పార్టీ నుండి ఎవరెవరు పోటీలో ఉంటారో అన్న ఆసక్తి అందరిలో నెలకొన్నది. స్థానికంగా ప్రజల్లో మంచి పలుకుబడి ఉండి అదే వార్డుకు చెందిన ప్రముఖ బిల్డర్ సురోత్తం రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుం టున్నారు. మంత్రి ఆశీస్సుల కోసం వేచి చూస్తున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సురోత్తం రెడ్డి అదే వార్డుకు చెందిన వ్యక్తి కావడం, ప్రజల్లో మంచి వ్యక్తిగా గుర్తింపు కలిగి ఉండడం సురోత్తం రెడ్డికి కలిసి వచ్చే అంశాలు. అయితే కాంగ్రెస్ పార్టీ నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మరో నాయకుడు 20వ వార్డు నుండి పోటీలో ఉండనున్నట్లు ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ నేతలు మంత్రి ఆశీస్సులు తమకంటే తమకే అంటూ ఎవరికివారు సొంతంగా ప్రచారం చేసుకుంటున్నారు. జోగిపేట ప్రాంతానికి రియల్ ఎస్టేట్ ను పరిచయం చేసిన వ్యక్తిగా సురోత్తం రెడ్డికి పట్టణ ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. కొంత కాలంగా 20వ.వార్డులో జరిగే ఉత్సవాల్లో పాల్గొంటూ, ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ తనకు తోచిన రీతిలో సహకరి



స్తూ వస్తున్నాడు. వినాయకచవితి ఇతర పర్వదినాలకు వార్డుల్లోని యూత్ పిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాడు. స్వామి వివేకానంద యూత్, వాసవియూత్ సభ్యుల నుండి పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తోంది. తమ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేయాలని సురోత్తం రెడ్డి పై ఒత్తిడి తెస్తున్నారు. అపుడే యువకులు ప్రచారం కూడా మొదలు పెట్టారు. వార్డు ప్రజల నుండి కూడా పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. 20వ వార్డు నుండి సురోత్తం రెడ్డి పోటీకి సిద్ధం అవుతుండడంతో ప్రత్యర్థులతోపాటు సొంత పార్టీ నేతలు కూడా మరో చోటు నుండి పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# శివ్వంపేటలో సోషల్ టాలెంట్ టెస్ట్

– విజేతలకు బహుమతుల ప్రదానం

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 21:**
సోషల్ ఫోరమ్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష మండల స్థాయిలో బుధవారం నాడు శివ్వంపేటలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయ వంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానో పాధ్యాయులు బాలచంద్రం



ప్రారంభించారు.ఈ పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొదటి స్థానం: డి. ఇంద్రజ (కేజీబీవీ, శివ్వంపేట), రెండవ స్థానం: జి. అనుశ్రీ (జెడ్పీహెచ్ఎస్, శివ్వంపేట), మూడవ స్థానం:వై. శ్రీ రేవతి(జెడ్పీహెచ్ఎస్, శివ్వంపేట), తెలుగు మీడియం విభాగంలో మొదటి స్థానం: పి.జయంతిక (కేజీబీవీ,శివ్వంపేట), రెండవ స్థానం: ఎన్.రేవంత్ (జెడ్పీహెచ్ఎస్,చండి) మూడవ స్థానం: డి.వెన్నెల (జెడ్పీహెచ్ఎస్, పాంబండ), విజేతలకు మండల విద్యాధికారి బుచ్చా నాయక్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని,తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సహకారంతో వాటిని సాధించాలని సూచించారు. సోషల్ ఫోరమ్ మండల ఇన్చార్జి వరగంటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ఈ సోషల్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల భవిష్యత్కు ఎంతో ఉపయోగ పడుతుందని,10వ తరగతిలో 10 పాయింట్లు సాధించడానికి ఇది ఎంతో దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాంబండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోహన్ రావు,చిన్న గొట్టిముక్క ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందుమతి మేడమ్,గైడ్ టీచర్లు ఐలయ్య,శ్రీనివాస్,సూర్య,శ్రీధర్,సమత, రాధాభాయ్,జ్వాలా తదితరులు పాల్గొన్నారు.